Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 24] AMARAVATI, TUESDAY, 23rd NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd November, 2021.

## L. A. BILL No. 24 of 2021.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2021. — Short title and commencement

(2) It shall be deemed to have come into force with effect on and from the 6th August, 2021.

2. In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (hereinafter referred to as the Principal Act) in section 2,- — Amendment of section 2. Act No.3 of 2016.

(1) after clause (3), the following clause shall be inserted, namely,-

"(3-A) "Brownfield University" means an existing College(s) / Institution (s)of Higher Education that is,-

(i) located in a geographically contiguous area in an extent of land not less than 50 acres;

(ii) engaged in teaching and research at Under Graduate and Post Graduate or Higher Levels in the state of Andhra Pradesh;

(iii) Possessing NAAC Accreditation of 3.2 and above for two cycles and/or NBA Accreditation of two cycles;

(iv) Willingness to invest in the existing college a minimum of 250 crores further more in the course of three years ;

(v) Possesses tie up with top 100 Universities in the Global ranking for joint certification of degrees as pre-requisite; and

(vi) Willingness to allot fifty percentage (50%) of seats with regards to Medical and Dental courses and minimum thirty- five percentage (35%) of seats in all other courses under Government Quota at subsidized rates to benefit the poor children of the State as directed by the State Government" :

Provided that Colleges / institutions shall submit a proposal duly satisfying the above requisite conditions to be converted into private Brown field university:

Provided further that Government shall at its sole discretion examine each proposal and give permission for such proposals which fulfil all the requirements under this Act and in accordance with the rules therein.

(2) after clause (4),the following clause shall be inserted, namely,-

"(4-A) "College" means self-financing college (s)/institution (s) of Higher Education affiliated to any State University;"

(3) clause (9) shall be omitted.

(4) after clause (12),the following clause shall be inserted, namely,-

"(12-A) "Government Quota Seats" means fifty percentage (50%)of seats with regard to Medical and Dental Courses and minimum thirty-five percentage (35%) of approved intake in every other course of study offered by the University, to be filled up by the Government in accordance with the procedure prescribed under Section 33(A)(1) of the Act;"

(5) for clause(23), the following clause shall be substituted, namely, -

"(23) "Regulatory Authority" means the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission established under Section 3 of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act 20 of 2019);"

(6) for clause (30),the following clause shall be substituted, namely, -

"(30) "State University' means a university established under an Act of the Andhra Pradesh State Legislature other than the Private Universities established under Section 3 of the Act;"

Amendment of section 3.

**3.** In section 3 of the Principal Act, for sub-section(3),the following shall be substituted, namely, -

"(3) The University may be a Greenfield or Brownfield and unitary in nature and shall not have power to affiliate and/or recognize any college or institution."

4. In section 32 of the Principal Act,- Amendment of section 32.

(1) for sub-section (1) the following shall be substituted, namely,-

"(1) The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (APHERMC) constituted under Section 3 of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act 20 of 2019) shall be the Regulatory Authority for the following purposes, -

(i) Fixing fee structure for Government Quota seats in Private Universities;

(ii) Grant accreditation to Private Universities in the manner as prescribed under the rules provided further that the parameters for accreditation shall not be in derogation of the existing regulations framed by various Central Authorities/ Agencies such as UGC, AICTE, NCTE, MCI, PCI, NAAC, ICAR, DBT, DST, CSIR, BCI etc."

(2) sub-sections (2), (4),(5),(6),(7),(8),(9) and (10) shall be omitted.

5. In the Principal Act, after section 33, the following new section shall be inserted, namely,- Insertion of new section 33-A.

Allocation of Seats. "33-A. Notwithstanding anything to the contrary to section

(1) The Government shall earmark Government quota of fifty percentage (50%) seats with regard to Medical and Dental Courses and minimum thirty-five percentage (35%) of seats in every other course of study to be filled in accordance with the rules prescribed under the Act,

(2) The Government Quota seats in any course of study offered by the Private University will be filled-up based on the merit among the qualified candidates in the concerned Common Entrance Test (CET) either conducted by the Central Government/ State Government or its instrumentalities as prescribed in the rules;

(3) The fee charged for the Government Quota Seats in any Course of the study offered by the Private University shall be determined by the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission.".

6. (1) the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2021 is hereby repealed. Repeal and savings of Ordinance No. 10 of **2021**.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is committed to provide quality education and to ensure that it is accessible to meritorious students belonging to socially and economically backward sections. In this regard, it has been envisioned that the local students must get opportunities to study in Private Universities established in the state. These institutions have a rich and vast experience in creating a strong learning ecosystem that prepares the students for both the industry and higher learning opportunities. In pursuance of this objective, it has been decided that there is a need to reserve seats in every course of study as Government seats for admission in Private Universities.

In line with the provision of the National Education Policy, 2020 that directs colleges to strive towards becoming autonomous and eventually transform into universities, the Government of Andhra Pradesh seeks the establishment of Brownfield Private Universities in the state. It will allow well-performing colleges in the state that have established a reputation for offering world-class education and have consistently obtained higher NAAC or NBA to transform into Brownfield Private University.

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act 2016 provides for the establishment of a Regulatory Authority under Section 32 of the Act to maintain standards of teaching, examination and research, ensuring accreditation, regulation of fee, etc. Through amendment of the Act, Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (APHERMC) will be designated as the Regulatory Authority of Private Universities. Modification of provisions will strengthen and simplify the Regulatory environment for Private Universities in the State, bringing in greater accountability and discipline into the system.

Accordingly, Government have taken a decision to amend the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 .

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No. 10 of 2021) was promulgated by the Governor on the 4th August, 2021 which has been published in the Andhra Pradesh Gazette on the 6th August 2021 (A.P. Ordinance No. 10 of 2021) to provide reservation of certain percentage of seats as Government Quota seats for admission in Private Universities, permit the establishment of Brownfield Private Universities and modify relevant provisions pertaining to Regulatory Authority.

In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2021 under section 33-A, the Government shall earmark Government Quota of thirty-five percentage (35%) of seats in Private Universities.

Meanwhile Apollo University has come forward to allot 50% of seats as government quota seats.Similarly in future other Private Universities may also be willing to offer more than 35% as government quota seats. In this regard, to facilitate it to happen there is a need to modify the relevant sections in the ordinance.

Further, as per G.O.Ms.No. 111 dated 07-07-2017 and G.O.Ms.No 70 dated 3-05-2017, 50% of the sanctioned intake of the Under Graduate & Post Graduate seats in Unaided Non-Minority Medical / Dental Colleges in the State are earmarked as Convenor Seats and the seats are allotted based on merit of the candidates who are qualified at the common entrance test, NEET-UG/ NEET-PG /NEET-MDS for that year following the rule of reservation.

However, with regard to seat allotment for Under Graduate & Post Graduate Medical / Dental courses in private universities, reservation of 50 % of seats are not stated either in the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2021 or in the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act 2016.

Additionally, the words "Government Quota and" in Section 32 (1) (i) of the Ordinance is superfluous. Hence, it is proposed to delete the words "Government Quota and" in Section 32 (1) (i) of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2021. Thus, there is a need to modify the provisions of the Ordinance to amend the Act accordingly.

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2021, inter alia, seeks to—

(i) provide reservation of fifty percentage (50%) of seats with regards to Medical and Dental courses and minimum thirty-five percentage (35%) of seats in every other course of study, as Government quota seats for admission in Private Universities;

(ii) permit well-performing colleges with requisite qualifications to transform into Brownfield University and

(iii) simplify and strengthen the regulatory environment for Private Universities.

Accordingly, now the Government have taken a decision to make some modifications to the Bill which replaces A.P. Ordinance No. 10 of 2021 to achieve above objective.

The Bill seeks to replace the said Ordinance with modifications and to give effect to the above decision.

**Dr. AUDIMULAPU SURESH,**

MINISTER OF EDUCATION.

## MEMORANDUM UNDER DELEGATED LEGISLATION

Clauses 1(2) and 33A of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2021 authorizes the Government to issue notifications and to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of this Act. The notification so issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of Legislature of the State and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding Delegated Legislation are thus of a normal type and are mainly intended to cover matters of procedure.

**Dr. AUDIMULAPU SURESH,**

MINISTER OF EDUCATION..

## MEMORANDAM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2021 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**

MINISTER OF EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**

Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 24వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2021 ఆగష్టు 6వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2016లోని 3వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,-

(1) ఖండము (3) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(3-ఏ) "బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము" అనగా ఉన్నత విద్య యొక్క ప్రస్తుత కళాశాల(లు)/సంస్థ(లు) అని అర్థము,-

(i) 50 ఎకరాలకు తక్కువకాని విస్తీర్ణం గల భూమిలో భౌగోళికంగా ఒక ప్రాంతంలో చేరియున్న ప్రాంతం అని అర్థము;

(ii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా ఉన్నత స్థాయిలలో బోధన మరియు పరిశోధనలో నిమగ్నమయి ఉన్న;

(iii) రెండు కాలచక్రములపాటు 3.2 మరియు ఆపైన ఎన్ఎఏసి గుర్తింపును కలిగి, మరియు/లేదా రెండు కాలచక్రముల పాటు ఎన్‌బిఏ గుర్తింపును కలిగివుండుట;

(iv) ప్రస్తుతమున్న కళాశాలలో కనీసము 250 కోట్లు, మూడు సంవత్సరముల కోర్సులో మరింత ఎక్కువగా పెట్టుబడి పెట్టడానికి సమ్మతిని కలిగివుండుట;

(v) ముందస్తు ఏర్పాటుగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు ప్రపంచ ర్యాంకింగ్‌లో 100 ఉత్తమ విశ్వవిద్యాలయాలతో ఒప్పందము చేసుకొనుట; మరియు

(vi) రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించినట్లుగా రాష్ట్రములోని పేద విద్యార్థుల ప్రయోజనము కొరకు సబ్సిడీ రేట్లలో ప్రభుత్వ కోటా క్రింద వైద్య మరియు దంతవైద్య కోర్సుల విషయములో ఏబది శాతము (50%) సీట్లు మరియు ఇతర అన్ని కోర్సులలో కనీసము ముప్పది ఐదు శాతము (35%) సీట్లు కేటాయించుటకు అంగీకారము":

అయితే, ప్రైవేటు బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయముగా మార్చడానికి అవసరమైన పైన తెలిపిన షరతులను తగురీతిగా సంతృప్తిపరుస్తూ కళాశాలలు/సంస్థలు ప్రతిపాదనను దాఖలు చేయవలెను:

అంతేకాకుండా, ప్రభుత్వము తన స్వంత విచక్షణానుసారం ప్రతి ప్రతిపాదనను పరిశీలించి, ఈ చట్టము క్రింద మరియు దానిలోని నియమములకు అనుగుణముగా అన్ని ఆవశ్యకతలను నేరవేర్చిన ప్రతిపాదనలకు అనుమతినిచ్చును.

(2) ఖండము (4) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(4-ఏ) "కళాశాల" అనగా, రాష్ట్రంలోని ఏదేని విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉండి, ఉన్నత విద్య యొక్క స్వీయ ఆర్థిక సహాయక పథకం కళాశాల(లు)/ సంస్థ(లు) అని అర్థము;"

(3) ఖండము (9)ని వదలివేయవలెను.

(4) ఖండము (12) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(12-ఏ) "ప్రభుత్వ కోటా సీట్లు" అనగా, చట్టములోని 33(ఏ)(1) పరిచ్ఛేదము క్రింద విహితపరచబడిన కార్యపద్ధతిని అనుసరించి విశ్వవిద్యాలయము అందించే ప్రతి ఇతర అధ్యయన కోర్సులో ప్రవేశానికి తీసుకునే ప్రభుత్వముచే భర్తీ చేయబడు ఆమోదించిన వాటిలో కనీసం ముప్పది ఐదు శాతము (35%) మరియు వైద్య మరియు దంతవైద్య కోర్సుల విషయములో యాబది శాతము (50%) శాతము సీట్లు, అని అర్థం;"

(5) ఖండము (23)కి బదులుగా, ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

"(23) "క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ" అనగా, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ చట్టము, 2019 (2019లోని 20వ చట్టము)లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ అని అర్థము;"

(6) ఖండము (30)కి బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

"(30) "రాష్ట్ర విశ్వవిద్యాలయము" అనగా ఈ చట్టములోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ప్రైవేటు విశ్వవిద్యాలయములు కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి యొక్క చట్టం క్రింద స్థాపించబడిన ఒక విశ్వవిద్యాలయము అని అర్థము;"

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)కు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(3) విశ్వవిద్యాలయము గ్రీన్‌ఫీల్డ్ లేదా బ్రౌన్‌ఫీల్డ్‌గా మరియు స్వాభావికములో ఏక వర్గముగా ఉండవలెను మరియు ఏదేని కళాశాల లేదా సంస్థను దానికి అనుబంధము చేయుటకు మరియు/లేదా గుర్తింపు ఇచ్చుటకు అధికారము లేదా నిబంధనను కలిగియుండదు."

4. ప్రధాన చట్టపు 32వ పరిచ్ఛేదములో,- 32వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఉప-పరిచ్ఛేదము (1)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ చట్టము, 2019 (2019లోని 20వ చట్టము)లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ (ఎపిహెచ్ఇఆర్ఎంసి) ఈ క్రింది ప్రయోజనముల నిమిత్తం క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థగా ఉండవలెను,-

(i) ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ కోటా సీట్లకు ఫీజుల స్వరూపాన్ని నిర్ణయించడము;

(ii) నియమముల క్రింద విహితపరచబడిన రీతిలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు గుర్తింపు మంజూరు అయితే, గుర్తింపు కొరకు ప్రమాణములు, యుజిసి, ఏఐసిటిఇ, ఎన్‌సిటిఇ, ఎంసిఐ, పిసిఐ, ఎన్ఎఎసి, ఐసిఎఆర్, డిబిటి, డిఎస్‌టి, సిఎస్ఐఆర్, బిసిఐ మొదలైనటువంటి పలు కేంద్ర ప్రాధికార సంస్థలు/ఏజెన్సీలు రూపొందించిన ప్రస్తుత వినియమములకు తక్కువగా ఉండరాదు."

(2) ఉప-పరిచ్ఛేదములు (2), (4), (5), (6), (7), (8), (9) మరియు (10)లను వదిలి వేయవలెను.

5. ప్రధాన చట్టములో, 33వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- 33-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

సీట్ల కేటాయింపు. "33-ఎ. 33వ పరిచ్ఛేదమునకు విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికీ,-

(1) ఈ చట్టము క్రింద విహితపరచబడిన నియమములను అనుసరించి భర్తీ చేయబడు వైద్య మరియు దంతవైద్య కోర్సుల విషయంలో యాబది శాతం (50%) సీట్లు మరియు ప్రతి ఇతర అధ్యయన కోర్సులో కనీసము ముప్పది ఐదు శాతం (35%) సీట్లను ప్రభుత్వ కోటాగా ప్రభుత్వము కేటాయించును.

(2) ప్రైవేటు విశ్వవిద్యాలయం అందించే ఏదేని అధ్యయన కోర్సులో ప్రభుత్వ కోటా సీట్లను నియమములలో విహితపరచబడిన విధంగా, కేంద్ర ప్రభుత్వము/రాష్ట్ర ప్రభుత్వము లేదా వాటి యొక్క ప్రతినిధి సంస్థలచే గాని నిర్వహించబడిన సంబంధిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సిఇటి)లో అర్హత సాధించిన అభ్యర్థులలో ప్రతిభ ప్రాతిపదికపై భర్తీ చేయబడవలెను;

(3) ప్రైవేటు విశ్వవిద్యాలయం అందించే ఏదేని అధ్యయన కోర్సులో ప్రభుత్వ కోటా సీట్లకు వసూలు చేసే ఫీజును ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషన్ నిర్ధారించును.".

2021లోని 10వ అధ్యాదేశము యొక్క రద్దు మరియు వ్యావృత్తులు.

6. (1) ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేక ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సామాజికంగా మరియు ఆర్థికముగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రవేశం కల్పించడానికి మరియు నాణ్యమైన విద్యను అందించడానికి నిబద్ధత కలిగివున్నది. దీనికి సంబంధించి రాష్ట్రంలో స్థాపించబడిన ప్రైవేటు విశ్వవిద్యాలయములలో అభ్యసించడానికి స్థానిక విద్యార్థులు తప్పక అవకాశములను పొందుతారని ఆశించడమయింది. ఈ సంస్థలు బలమైన అభ్యసన జీవావరణ వ్యవస్థను సృజించడంలో మరియు ఉత్తమ మరియు విస్తృత అనుభవమును కలిగివుండి పరిశ్రమ మరియు ఉన్నత అభ్యసన అవకాశాలు రెండింటి కోసం ఇది విద్యార్థులను సన్నద్ధంచేస్తుంది. ఈ లక్ష్యాన్ని అనుసరించి, ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ప్రవేశాల కొరకు ప్రభుత్వ సీట్లుగా ప్రతి అధ్యయన కోర్సులో సీట్లను రిజర్వు చేయవలసిన అవసరము ఉన్నదని నిర్ణయించడమైనది.

జాతీయ విద్యా విధానము, 2020 యొక్క నిబంధన ప్రకారము, కళాశాలలు స్వయంపాలక దిశగా గట్టిగా ప్రయత్నిస్తూ అంతిమంగా విశ్వవిద్యాలయములుగా రూపాంతరం చెందుటకు ప్రయత్నించవలెనని ఆదేశించుచున్నందున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములో బ్రౌన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల స్థాపనను కోరుకుంటున్నది. ఇది, ప్రపంచస్థాయి విద్యను గరిపే కీర్తిని పొంది మరియు బ్రౌన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముగా రూపాంతరం చెంది స్థిరంగా ఉన్నత యన్ఎఎసి లేదా యన్‌బిఎలను పొంది రాష్ట్రములో ఉత్తమ పనితీరు కళాశాలలకు వీలుకల్పిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016, ఈ చట్టపు 32వ పరిచ్ఛేదము క్రింద బోధనా ప్రమాణములు, పరీక్షలు మరియు పరిశోధన, గుర్తింపు కల్పించుట, ఫీజు క్రమబద్ధీకరణ మొదలగు వాటి నిర్వహణ ఒక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థను స్థాపించాలని నిబంధిస్తున్నది. ఈ చట్టపు సవరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను (ఎపిహెచ్ఇఆర్ఎమ్‌సి)ను ప్రైవేటు విశ్వవిద్యాలయముల క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థగా హోదా కల్పించబడును. నిబంధనల సవరణ వలన, రాష్ట్రములోని ప్రైవేటు విశ్వవిద్యాలయముల క్రమబద్ధీకరణ వాతావరణమును బలోపేతము మరియు సరళతరము చేస్తుంది, ఇది వ్యవస్థలో అధిక జవాబుదారీతనము మరియు క్రమశిక్షణను తీసుకువస్తుంది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను సవరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ప్రవేశాల కొరకు ప్రభుత్వ కోటా సీట్లుగా కొద్దిశాతం సీట్లకు రిజర్వేషన్ కల్పించడానికి, బ్రౌన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాలను స్థాపించడానికి అనుమతి ఇవ్వడం మరియు క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థకు సంబంధించిన సంబంధిత నిబంధనలను సవరించడానికి రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున గవర్నరు 4 ఆగష్టు, 2021వ తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు

క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 10వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 6 ఆగస్టు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది (2021లోని 10వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము).

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021లోని 33-ఏ పరిచ్ఛేదము క్రింద ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ముప్పది ఐదు శాతము (35%) సీట్లను ప్రభుత్వ కోటాగా, ప్రభుత్వము కేటాయించును.

ఈ మధ్యకాలంలో ప్రభుత్వ కోటా సీట్లుగా 50 శాతం సీట్లను కేటాయించడానికి అపోలో విశ్వవిద్యాలయం ముందుకు వచ్చినది. అదే రీతిగా భవిష్యత్‌లో ఇతర ప్రైవేటు విశ్వవిద్యాలయములు కూడా 35 శాతము కంటే ఎక్కువగా ప్రభుత్వ కోటా సీట్లుగా అందించడానికి ఆసక్తిని కలిగివుంటాయి. ఈ విషయంలో, దీనిని సాకారం చేయడానికి అధ్యాదేశములోని సంబంధిత పరిచ్ఛేదములను సవరించవలసిన అవసరం ఉన్నది.

అంతేకాకుండా, 07-07-2017వ తేదీగల జిఓ.ఎమ్ఎస్.నెం.111 మరియు 03-05-2017వ తేదీగల జిఓ.ఎమ్ఎస్.నెం.70 ప్రకారం రాష్ట్రంలోని మైనార్టీ-యేతర అన్‌ఎయిడెడ్ వైద్య/దంత వైద్య కళాశాలలలో మంజూరుచేసిన అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లలో ప్రవేశానికి తీసుకొనే 50 శాతంను కన్వీనర్ సీట్లుగా కేటాయించడమైనది మరియు నీట్-యుజి/నీట్-పీజి/నీట్-ఎమ్‌డిఎస్, ఆ సంవత్సరానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు రిజర్వేషన్ నియమము పాటిస్తూ ప్రతిభ ఆధారంగా సీట్లను కేటాయించును.

అయితే, ప్రైవేటు విశ్వవిద్యాలయములలోని వైద్య/దంతవైద్య అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు సీట్ల కేటాయింపు విషయంలో 50 శాతం సీట్ల రిజర్వేషన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021లో గాని లేదా ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016లో గాని తెలియజేయలేదు.

అదనముగా, అధ్యాదేశపు 32(1)(i)పరిచ్ఛేదములోని "ప్రభుత్వ కోటా మరియు" అను పదములు నిష్ప్రయోజకమైనవి. అందుచేత, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021లోని 32(1)(i) పరిచ్ఛేదములోని "ప్రభుత్వ కోటా మరియు" అను పదములను తొలగించుటకు ప్రతిపాదించడమైనది. ఆ ప్రకారంగా చట్టమును తదనుసారంగా సవరించడానికి అధ్యాదేశములోని నిబంధనలను సవరించవలసిన అవసరం ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2021 ఇతర విషయాలతో పాటు ఈ క్రింది వాటిని ఉద్దేశిస్తున్నది.

(i) వైద్య మరియు దంతవైద్య కోర్సుల విషయములో యాబది శాతము (50%) సీట్లకు రిజర్వేషన్ కల్పించడం మరియు ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ప్రవేశము కొరకు ప్రభుత్వ కోటా సీట్లుగా ప్రతి ఇతర అధ్యయన కోర్సులో కనీసం ముప్పదిఐదు శాతము (35%) సీట్లను కల్పించడం.

(ii) అవసరమైన అర్హతలతో మెరుగైన పనితీరు కనపరుస్తున్న కళాశాలలను బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయముగా మారుటకు అనుమతించడం; మరియు

(iii) ప్రైవేటు విశ్వవిద్యాలయముల కోసం క్రమబద్ధీకరణ పరిస్థితులను సరళీకృతం చేయడం మరియు పటిష్టపరచడం.

తదనుసారంగా, పై లక్ష్యాన్ని సాధించుటకుగాను 2021లోని 10వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము స్థానములో బిల్లుకు కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయం తీసుకున్నది.

ఈ బిల్లు, పై నిర్ణయాన్ని అమలు చేయడానికి సదరు అధ్యాదేశము స్థానే మార్పులతో ప్రవేశపెట్టుటకు ఉద్దేశించబడినది.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఖండములు 1(2) మరియు 33ఎ అందులో ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2021 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు నియమములు చేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి. ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.